ఇటీవల మద్రాసు న్యాయకళాశాల ఆంధ్రసంఘం ఆధ్వర్యాన మ్యూజియం థియేటర్‌లో శ్రీ రాఘవ వర్ధంతి జరిగిన సందర్భంలో ప్రదర్శింపబడిన "ఆత్మవంచన" నాటకంలో పాల్గొన్న నటీనటవర్గం

★ లక్ష్మీ భవనం ★

—6—

రచన

శ్రీమతి వేదుల మీనాక్షి దేవి

"దెయ్యాలున్నట్లు నేను వినలేదమ్మా" చాలా గంభీరంగా అన్నాడు. పనివాళ్ళతో వట్టం చాలాకష్టం. మనకు కావలసినట్లు వాళ్ళు చెయ్యరు. వాళ్లకి తోచినట్లేకాని, కాని, రాధమ్మ మాత్రం అలాంటిదికాదు, ఎప్పుడూ అక్కడే వుంటుంది. మీకు కావలసిన పదుపాయాలన్నీ చేస్తుంది. అన్నాడు. వెళ్ళేటప్పుడు మధ్య మధ్య "ఇక్కడ దెయ్యాలుండే మాటలుగా కనబడడు. ఏమంటారు?" అనే వాడు.

"నిజమే నండి. దెయ్యాలుండ విక్కడ" అనేదాన్ని.

చివరకు ఇల్లు చేరుకున్నాం. చుట్టూ రకరకాల పువ్వుల మొక్కలతో చాలా అందంగా వుంది ఇల్లు. వీధిగేటు దగ్గిర ఒక వ్రక్కనించి నన్నజాతి, రెండో వ్రక్కనించి కాశీరత్నం తీగల్ని బవర్‌మీదికి ప్రాకించారు రెండు తీగలూ అలిబిల్లిగా అల్లుకున్నాయి. తెల్లని, ఎర్రని ఆ పువ్వులు పీఠిలోకి నేత్రానందకరంగా కనబడుతున్నాయి. వాటి క్రింద కూర్చుని కబుర్లు చెప్పుకుందుకు ఎంతో బాగుంటుంది.

ఏ ఇల్లు కావాలని ఎన్నాళ్ళనుండి అనుకునేదాన్నో వరిగ్గా అలాంటి యిల్లే అది నా కెంతో సంతోషంగా వుంది. మా ఆలికిడి వినికాబోలు ఒక ఆమె తలుపు తీసి నవ్వుతూ లోపలికి ఆహ్వానించింది. ఆవిడే రాధమ్మ ఆయివుండుండనుకున్నాను. యాభైయేళ్ళుంటాయి, ఆ గంభీరం, ప్రసన్నవదనం చూసి చకితనయాను, రాధమ్మ నాకు యిల్లంతా చూపించింది. ఆ విడతో కలిసి యిల్లంతా తిరగడంలో ఆ విడ చాలా మంచిమనిషిగా అనుకూలమైన దావిలాగ తోచింది నాకు. మాట్లాడే ప్రతిమాటా మాటిగా చెప్పదలచిన విషయానికి సంబంధించినదీ; సహజసిద్ధమైనది.

ఆ ఇల్లు అంత పెద్ద భవనమూకాదు. అలా అని కుటీరమూకాదు. ఒక కుటుంబము సుఖంగా వుండడానికి వీలుగావుంది. రెండు గదులు, హాలు, వంటగది, స్నానాలగది. మేడమీదకి మందు వసారాలోంచి మెట్లున్నాయి. పైని రెండు గదులున్నాయి.

ఇంటికి నాలుగువ్రక్కల పెరడువుంది. రకరకాల పూలమొక్కలతోను, పువ్వులతోను కళకళలాడిపోతోంది, గులాబీలలో తెలుపు, పసుపు, ఆకుపచ్చ, యెరుపు, గులాబీ, అనేక రంగులలోవున్నాయి.

ఇంటితోపాటు కుర్చీలు, మంచాలు, బల్లలు ఒక చేమిటీ ఏ వస్తువూ తెప్పుకో అక్కర్లేకుండా కావలసిన సామానంతావుంది, అన్ని వస్తువులు చక్కగా సర్దివున్నాయి. ఇల్లు శుభ్రంగా వుంది. ఆ ఇంటి పద్ధతి, ఆ పరిసరాలు నన్ను ముగ్ధురాల్ని చేశాయి. నా స్వంత యింట్లో వున్నట్లు తృప్తికలగ సాగింది. ఇల్లంతా చూసి పీది వరండాలోకి వచ్చాను. ఇల్లుగల ఆసామీ గేట్లో నిలబడి పువ్వుల మొక్కల్ని తదేక దృష్టితో చూసి ఆనందిస్తున్నాడు.

"ఇంద్రభవనంలా వుంది మీ యిల్లు" అన్నాను నాకు నచ్చిందనే భావం వ్యక్తం చేస్తూ.

"అమ్మా మీరు చాలా అమాయకులలాగ కనబడుతున్నారు" లేకపోతే ఇంటిని గురించి ఇంటివారి దగ్గిరే పొగుడుతారా? అలాంటప్పుడు యెవరైనా అద్దె ఎక్కువ చెప్పుకుంటా వుంటారా?" అన్నాడాయన.

అన్నాడేగాని యెక్కువ చెప్పలేదు. పదిహేను రూపాయలు అద్దె. ఇదివరకు పున్నవాళ్ళు అంతే యిచ్చారని రాధమ్మ చెప్పింది. వారం రోజులలో నా సామానుతో కొత్త యింటికి వచ్చేశాను. అక్కడి పని మనిషిని రమ్మంటా మనుకున్నాను. కాని, రాధమ్మ స్వభావం తెలియడం వల్లనైతే నేమి, ఆవిడే పనిచెయ్యాలనే వద్దని వుండడం వల్లనైతేనేమి ఆ వుద్దేశ్యం విడిచిపెట్టాను.

లక్ష్మీ భవనంలో ఎంతో సుఖంగా వుండేది ఆ సుఖానికి ప్రత్యేకించి యే వొక్క కారణం లేదు. నేను ఇంట్లోవున్నా, ఏ సముద్ర తీరానికైనా వెళ్లినా ఫరవాలేదు. ఇంటిపూచీ నాకు లేదు. రాధమ్మ నమ్మకస్తురాలు. పనివాళ్ళు దుడుగుగా, అతిగా మాట్లాడతారు. ఈవిడ అలాంటిదికాదు. మాట్లాడని పనివాళ్ళు దొరకడం చాలా అరుదు. రాధమ్మ యెక్కువగా మాట్లాడదు సరికదా ఒక్కొక్కప్పుడు విలిచినా పలకదు ఏదో చిన్నగుసగుసలోనుంచి వెడుతుంటుంది, గాలిలో దిన్నోచూస్తున్నట్లు, అన్నాను నాకు అర్థంకాని మాటలు.

"దెయ్యాలుండే మాటలుగా కనబడు నమ్మా" అన్నాను. ఆవిడ పెదవులు అదరాయి.

నా గుండె కలిచినట్లయింది. ఏం గుండె కోతుంగా వుంది. "పాపం, పసిపిల్ల" అన్న మాటలు అప్రయత్నంగా పైకివచ్చాయి.

"మీరు భయపడతా రనుకున్నానమ్మా కానీ అలా రాలేదు అందుకు మీకు దండాలు. మా లీలకు మీ రంటే యిష్టం అనుకుంటాను. అందుకే మీకు యిష్టమైనవన్నీ చేస్తోంది ఇదివరకు వాళ్ళవల్ల యెంతో బాధపడిందమ్మా బిడ్డ" అంది రాధమ్మ.

"ఏం చెడ్డవాళ్ళు" అన్నాను.

"ఆడవాళ్ళు, మగవాళ్ళు పేచీకోరులు. ఎద్దేతనంగా వుండేవారు. రాత్రింబగళ్ళు దెబ్బలాడుకునేవారు. ఇల్లంతా సామానులు పరిచేసేవారు. ఎక్కడిసామాను అక్కడే. ఎక్కడి యెంగిళ్ళక్కడే. ఎక్కడి అంటగిన్నె లక్కడే. ఇల్లు నర్దలేకపోయేది నా లీలమ్మ."

అంతకన్న దారుణమైన వాళ్ళింకొళ్ళుండేవారు. వాళ్ళసంగతి ఏంటే యెంత శాంత మూర్తులనైనా కోపం రాకమానదు, భార్యా, భర్త, ఒక కొడుకు, ఒకకూతురు వుండేవారు ఆ పిల్ల లెంత దౌర్భాగ్యులోకాని అస్తమానం తల్లిదండ్రులు చావకొట్టి చెవులుమూసేవారు. వాళ్ళ యేడుపు అరమైలునూరం వినబడేది. వాళ్ళని గదిలోపెట్టి తాళంపేసి వెళ్ళిపోయి రెండు మూడు రోజులవరకూ వచ్చేవారుకారు. ఆకలితో ఆ పిల్లలు సులసులమాడి పోతుంటే మాలీల యెక్కడినించి తెచ్చేదో అన్నం, కూర, పప్పుతెచ్చి వాళ్ళకుపెట్టి వాళ్ళని సముదాయించేది పాపం. చివరవరకి బాధ చూడలేక కొన్నాళ్ళే చుట్టుపట్లకి రాకుండా వెళ్ళిపోయింది చిట్టితల్లి."

చెబుతున్న రాధమ్మ కంఠరుద్ధమైంది.

"ఇక చెప్పకు రాధమ్మా. నా గుండె బద్దలై పోతోంది. ఇక యిక్కడ నాకు శాంతి లభించదు" అన్నాను బాధగా.

రాధమ్మ ఖంగారు పడింది.

"మీ రెప్పుడూ అలా అనుకోవద్దు. మీ రిక్కడ వించివెళ్లోద్దు. లీలమ్మకి మీరంటే ఎంతో యిష్టం. మీ పదుపాయాలన్నీ చూస్తోంది. మీరు వెళ్ళిపోతే వచ్చేవాళ్లెలాంటి వాళ్ళవుతారో. అమ్మా నా బిడ్డ మళ్లీ ఎక్కడికీ పోలేదు. ఇల్లు అమ్మేసినా లీల ఈ ఇంట్లోనే వుంటోంది. ఆ పిల్లని కనిపెట్టుకుని వుంటానమ్మా యిక్కడ" అని రెండు చేతులూ పట్టుకుని బ్రతిమాలింది రాధమ్మ. చాలా దుఃఖపడింది. నాకూ యెంతోవిచారంకలిగింది.

పాపం. ఆమాయకురాలైన ఒక చిన్న బిడ్డకు భయపడి వెళ్ళడం చాలా హాస్యాస్పదమైన విషయం. భయానికేమీ లేదు. ఆ ఇంట్లోనే వుండేందుకు నిశ్చయించుకున్నాను.

"లోకంలోని దెయ్యాలలాంటిది కాదమ్మా మా లీల. మనం హాయిగా వుండొచ్చు. ఈ రహస్యం మన ఇద్దరిమధ్య వుంటుంది. ఆనాడు కుళాయికి బిరడా పెట్టింది నేనే. లీలమ్మ పెరటి కుళాయివాడితే ఆ నీటి చప్పుడుకి మీకు మెలకువ వస్తుందేమో. మీరు లీల తల్లి విషయం యెరగరు. అందుకోసం అమ్మాయి మీ కళ్ళపడకుండా వుండడానికి ఆ కుళాయి కట్టేశాను. పంటింట్లోనే పని చేసుకొనేది అప్పుడు. మీకు తెలియనీయకుండా చేద్దామని చాలా ప్రయత్నించేదాన్ని. చూచారు కదా మా లీల తల్లిని. భయం వెయ్యలేదు కదూ. ఏదైనా అలికిడి అయినప్పుడు "ఈ బిడ్డని రక్షించు నాయనా"అని దేవుని ప్రార్థించండమ్మా"అంది రాధమ్మ.

ఇద్దరం యింతసేపు యేడ్చాము ఆ బిడ్డని గురించి పెద్ద విట్టూర్పు విడిచింది సుశీలమ్మ.

"ఆ తరవాత మూడేళ్ళున్నాను ఆ యింట్లో. రాధమ్మ నేను ఓ తల్లి పిల్లలాగ వుండేవాళ్లం. ఎన్నడూ మాటామాటా రాలేదు.

లీల నాజీవితాన్ని మాధుర్యంతో నింపింది. నా తలగడ సర్దేది. టేబిల్ సవరించేది; ఎప్పటికప్పుడు గాజుజాడిలో కొత్త కొత్త పువ్వులు వింతవింత వర్ణతులలో అమర్చేది. నేను చదువుకునే పుస్తకాలు దొంతరగా పెట్టేది.

నేనా యింట్లో ప్రవేశించి మూడు సంవత్సరాల నాల్గు నెలలైంది. ఒకనాడు నాకు ఇల్లు యిచ్చిన ఆయన వచ్చాడు. ఇదివరకు తను కొన్న ఇంటి యజమాని తమ్ముడు కొనుక్కున్నాడట లక్ష్మీ భవనం. నన్ను ఖాళీ చెయ్యమన్నాడు. వారు వచ్చి కాపురం వుంటారుట. ఇల్లు కొనుక్కున్న ఆయనకు ఎనమండుగురు పిల్లలట. వాళ్ళు చాలా అమాయకులు బుద్ధిమంతులుట. ఇల్లాలు ఉత్తమురాలుట చెప్పాడు.

"మంచి పని చేశాడు. తగినవాళ్ళకే అమ్మాడు" అన్నాను పైకి.

లీలమ్మ వాళ్ళ పినతండ్రిగారి పిల్లలతో సుఖంగా వుంటుంది అనుకున్నాను. ఆ మాటే రాధమ్మతో అన్నాను.

"నిజమే నమ్మా. సుఖంగా వుంటుంది నా లీలతల్లి, ఆ అమ్మాయి మీద ప్రేమచేత వాళ్ళు కొనుక్కున్నారీ యిల్లు." అందిరాధమ్మ "భగవంతుడి దయవల్ల నిశ్చింతగా నా ప్రాణం పోవచ్చు" అంది చేతులు తోడింది.

నా మనస్సు పెద్దబరువు దింపుకున్నట్లు తేలికైంది.

సామానంతా సర్దేశాను. రాధమ్మ వంటింట్లో పనిచేసుకుంటోంది. ఏదో తెలియని ఆవేదన నామనస్సులో బయలుదేరింది. పెరట్లోకి వెళ్ళాను. నాలుగు వక్కలా చూశాను ముందారి రెట్టుక్రింకి వెళ్ళి ఎలుగెత్తి "లీలా, దా అమ్మా"అని పిలిచాను. సమాధానం లేదు.

నాకేమీ తోచలేదు. "లీలా. నేను మీ యింట్లోంచి వెళ్ళిపోతున్నాను నిన్ను విడిచి వెళ్ళి. ఒక్కమాట నాదగ్గిరకిరావూ. అమ్మవు కదూ. దా అమ్మా" అంటూ గట్టిగా కళ్ళు మూసుకుని రెండుచేతులూ చాపాను."

బదులుగా ఈవిరి పీల్చింది సుశీలమ్మ.

"పువ్వులాగ మెత్తని చేతులు ..... నాకు తెలియకుండానే యిన్నాళ్ళూ నా సేవ చేసిన చేతులు .. ఆ చిన్న . . . .అమాయకమైన చేతులు .....మొట్టమొదట నేను కుళాయి దగ్గిర చూసిన ఆ చేతులు ..... రెండు చేతులూ .. ..నా రెండు చేతుల లోనూ . . ఒక్క మాట .... పువ్వుట్టని పించింది... ఒక్కనిముషం అంతే నా చేతులలో తన చేతులనిచ్చి విశ్రాంతి లిచ్చింది నాకు లీలతల్లి."

మరుక్షణం చేతులతో కళ్ళుకుని వెక్కివెక్కి యేడ్చింది సుశీలమ్మ పిల్లలంతా వెక్కివెక్కి యేడుస్తున్నారు.

రెండవవారం
ఇండియన్ నేషనల్ సర్కస్
పచ్చనువ్వు స్కూల్ గ్రౌండ్సు-ఫ్రూట్ మార్కెటు ఎదుటగా, జి. టి. మద్రాసు.
శని, ఆదివారాలు మరియు ఇతర శెలవురోజులు మ. 3 గం. లకు.
ఇతర రోజులలో రెండు ఆటలు: సా. 6.15; రా. 9.30 గం లకు
రేట్లు: రిజర్వుడు: రు. 3-12; 1వ తరగతి రు. 2-8; 2వ తరగతి రు. 1.4;
గ్యాలరీ 10 అణాలు.
ఫోన్ నం. 55773
రిజర్వుడు, మొదటి తరగతులకు సర్కస్ ఆఫీసువద్ద ఉ. 9 నుండి 12 గం.
వరకు సీట్లు రిజర్వు చేసుకొనవచ్చును.
రాత్రి ఆట అయిన తరువాత అన్ని మార్గాలకు బస్సులు కలవు.

ఉమా గోల్డు కవరింగ్ నగలు
UMA GOLD COVERED JEWELLRY
కెటలాగు ఉచితం.
హెడ్డాఫీసు:
ఉమా గోల్డు కవరింగ్ వర్క్సు
ఉమా మహల్ - మచిలీపట్టణం
మద్రాసు సేల్సు డిపో: 90, నైనాబజారు రోడ్డు, (మైనూరు కాఫీ ఎదుట)
జాబులు హెడ్ ఆఫీసుకే వ్రాయాలి.

ఉత్సాహవంతులుకండి!
లాలిత్యంపొందండి! శోభచేకూర్చుకోండి!
రోజంతా!
మరులు గొలిపే సువాసనలు వెదజల్లే చార్మిస్ టాల్కమ్ పౌడరు రాసుకుంటే ఉల్లాసం కలిగించి, ఎంతో ఉత్సాహము రేకెత్తిస్తుంది. స్నానం చేసినవెంటనే వొళ్లంతా ఈపౌడరును చల్లుకోండి. చల్లగా మహదానందంగా వుంటుంది. సిల్కుపొరవలె వుండి రక్షణ చేకూర్చి, శరీరం పెట్లకుండా చేస్తుంది. పెద్ద ఖరీదైనదికాదు. అంతేకాక అత్యవసరమైనదికూడా, సౌందర్య, స్త్రీ యాల రహస్యమిదే.
CHARMIS
చార్మిస్
టాల్కమ్ పౌడర్
మరులుగొలిపే సువాసనతో
కాల్గేట్‌వారి చార్మిస్ సౌందర్య పోషకాలలో అల్ - పర్పస్ క్రీమ్, సోకలవు. ఏరకమైన చర్మానికైనను మృదుత్వం చేకూర్చడంలో ప్రసిద్ధికెక్కిన క్రీములలో ప్రథమశ్రేణికి చెందినవి

ఎక్కువ అలసిన మీదట...
అతి స్వల్పధరలో తక్కిన పానీయములకన్న మిక్కిలి సేదదీర్చునది
తేనీరు
TEA BOARD
మన జాతీయ పానీయము

...ండుగలు,
...ర్వదినాలు
...తర అన్నివేళల
తుషార్
విటమిన్‌లుగల
వనస్పతి
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు
తయారుచేయబడిన తుషార్ మానెకూడా లభ్యం కాగలదు